# SWETCHA GORA EYE BANK


Established by **Vasavya Mahila Mandali**

*Life Member – Eye Bank Association of India*

*Membership No.Inst-L-763*

**Nasthika Kendram, Benz Circle, Vijayawada-520 010 A.P.**

**E-mail:**vasavya@swetchagoraeyebank.org **Ph:** 9704020303, 8374844977

**Website:**www.swetchagoraeyebank.org



| *Founder President* | *President* | *Secretary* | *Executive Director* |
|---|---|---|---|
| **Chennupati Vidya ExMP** | **Dr B Keerthi** | **G Rashmi** | **Dr G Samaram** |


ప్రచురణార్థం

## స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ అధ్వర్యంలో నేటి(25) నుండి నేత్రదాన ప్రచార పక్షోత్సవాలు

– విజయవాడ 24.8.2022

"అమూల్యమైన నేత్రాలను మట్టిపాలు, బుగ్గిపాలు కానివ్వకండి. భారతదేశంలో 30లక్షలకి పైగా నల్లగుడ్డు అంధత్వంతో బాధపడుతున్నారు. చనిపోయిన వారి నేత్రదానంతో వీళ్ళ జీవితాలలో వెలుగు వస్తుంది. నేత్రదానానికి అందరూ ముందుకు రావాలి. నేత్రదానంపై అవగాహన కొరకు ఈ నెల 25నుండి వచ్చే నెల 8వరకు దేశవ్యాప్తంగా భారత ప్రభుత్వం, ఐ బ్యాంక్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నేత్రదాన ప్రచార పక్షోత్సవాలని నిర్వహిస్తున్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఈ నెల 25నుండి 15రోజుల పాటు నేత్రదాన ప్రచార కార్యక్రమాలని నిర్వహిస్తుంది" అని స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా॥జి.సమరం వాసవ్య మహిళా మండలిలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 68లక్షల మంది నల్లగుడ్డు అంధత్వంతో బాధపడుతున్నారన్నారు. వీళ్ళల్లో 30లక్షల మందికి చనిపోయిన వారి నుంచి సేకరించిన నల్లగుడ్డు మార్పిడితో చూపుని ప్రసాదించవచ్చన్నారు. ఏటా 80-90లక్షల మంది మరణిస్తున్నా కేవలం 25 నుంచి 30వేల మంది మాత్రమే మరణానంతరం తమ నేత్రాలను దానం చేస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నల్లగుడ్డు అంధత్వం ఉన్నవారు 3,31,000మంది ఉన్నారన్నారు. వీరిలో దాదాపు సగం మంది పిల్లలే ఉన్నారు. నేత్రదానం గురించి అపోహలు విడనాడి అందరూ నల్లగుడ్డు అంధత్వ నివారణలో భాగస్వాములు కావాలన్నారు. 26న జరిగే నేత్రదాన ప్రచార పక్షోత్సవాల ప్రారంభ సభలో ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ శ్రీ ఢిల్లీరావు ముఖ్య అతిధిగా పాల్గొంటున్నారన్నారు. 26వ తేదీ శుక్రవారం ఉదయం 11గంటలకు వాసవ్య మహిళా మండలి సిల్వర్ జూబ్లీ హాలులో జరిగే ఈ ప్రారంభోత్సవ సభకు అందరూ ఆహ్వానితులే అన్నారు. ఈ నెల 29న వాసవ్య మహిళా మండలిలో నేత్రదానంపై ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్‌ను డా॥ఎన్టీఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సెలర్ డా॥పి.శ్యామప్రసాద్ ప్రారంభిస్తారన్నారు. ఈ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా హైస్కూల్, కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు నేత్రదానంపై వ్యాసరచన, చిత్రలేఖనం, స్లోగన్, క్విజ్, పాటల పోటీలతో పాటు విజయవాడలోని వివిధ ప్రాంతాల్లో నేత్రదాన ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో వాసవ్య మహిళా మండలి కార్యదర్శి శ్రీమతి రశ్మి, మెడికల్ డైరెక్టర్ డా॥పి.దీక్ష కూడా పాల్గొన్నారు.